# PERSPECTIVES IN EDUCATION

## 'విద్యా-దృక్పథం'పై అధ్యయన దృక్పథం ఎలా ఉండాలి?

త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎంపిక పరీక్షలో కఠినంగా, కీలకంగా మారిన సబ్జెక్ట్ 'Perspectives in Education'. 'Perspective' అనే ఆంగ్ల పదానికి అర్థం దృక్పథం (లేదా) వైఖరి (లేదా) అభిప్రాయం అని చెప్పొచ్చు. Education అనే పదానికి విస్తృత అర్థం ఉంది. సంకుచిత అర్థంలో పాఠశాలలో నియత విద్యా విధానం ద్వారా అభ్యసించే విషయాలను విద్య అని చెప్పొచ్చు. విశాల దృక్పథంలో నియత, అనియత, యాదృచ్ఛిక అనుభవాల ద్వారా వ్యక్తిలోని అత్యున్నత శక్తులను వెలికి తీసి, వ్యక్తి సమగ్ర వికాసానికి తోడ్పడేదే విద్య అని చెప్పొచ్చు. Perspectives in Education తత్వశాస్త్రం, మనోవిజ్ఞాన శాస్త్రం, సమాజ శాస్త్రం లాగా ఒక ప్రత్యేక శాస్త్రం కాదు. నిజానికి పై మూడు శాస్త్రాల కలయిక.

విద్యను చారిత్రక, తాత్విక, సామాజిక, మనోవైజ్ఞానిక, సమకాలీన దృక్పథంతో విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేసే సబ్జెక్ట్ ఇది. అందువల్ల Perspectives in Education కోసం అభ్యర్థులు అనేక గ్రంథాలను నిశితంగా అధ్యయనం చేయాలి. డీఎస్సీ పరీక్ష రాయబోతున్న అభ్యర్థులందరూ సాక్షి విద్యలో ప్రామాణికమైన మెటీరియల్, ప్రాక్టీస్ బిట్స్ రెగ్యులర్‌గా చదవడం వల్ల ఈ విభాగంలో గరిష్ఠ మార్కులు సాధించొచ్చు.

Perspectives in Education సబ్జెక్ట్ విశ్లేషణాత్మకంగా గమనిస్తే స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ విభాగాలకు సంబంధించి కింది అంశాలు ఉంటాయి.

## విద్య-చారిత్రక-దృక్పథం

భారతదేశ చరిత్రను విద్యా దృక్పథంతో అధ్యయనం చేయాలి. వేద విద్యా విధానం, చార్వాకులు, జైనులు, ముస్లింల విద్యా విధానం మొదలైన విద్యా విధానాలను, విద్యా లక్ష్యాలు, కరికులమ్, ఉపాధ్యాయుడు-బోధనా పద్ధతులు మొదలైన కోణాల్లో అధ్యయనం చేయాలి. 1813 చార్టర్ చట్టం తర్వాత ఈస్టిండియా కంపెనీ వలస విద్యా విధాన నేపథ్యంతో వచ్చిన మెకాలె, ఉడ్స్ డిస్పాచ్,హార్టాగ్ కమిటీ, సార్జెంట్ నివేదిక కీలకమైన సూచనలు వంటి లక్ష్యాత్మక ప్రశ్నలను దృష్టిలో పెట్టుకొని చదవాలి.

## స్వాతంత్ర్యానంతర కమిషన్స్

ముఖ్యంగా స్వాతంత్ర్యానంతరం భారతదేశ విద్యా విధానంపై వేసిన రాధాకృష్ణన్ కమిషన్, మొదలియార్ కమిషన్, కొఠారి కమిషన్, ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ, నూతన జాతీయ విద్యా విధానం చేసిన ముఖ్య సూచనలను విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయాలి.

## విద్య-సమకాలీన దృక్పథం

పర్యావరణం-విద్య, ప్రజాస్వామ్యం-విద్య, అర్థశాస్త్రం-విద్య, జనాభా-విద్య, విద్యా సమాన అవకాశాలు, లింగ వివక్షత మొదలైన అంశాలను సమకాలీన విద్యారంగ పరిస్థితులకు అన్వయించి అధ్యయనం చేయాలి. మూడవ యూనిట్‌లోని కౌమారుల విద్య, జీవన నైపుణ్యాలపై నుంచి కూడా ప్రశ్నలు రావచ్చు.

## సమ్మిళిత విద్య

పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్‌లో మరో కీలకమైన విభాగం సమ్మిళిత విద్యా (Inclusive Education). భారతదేశంలో విద్యా ప్రయాణము (ప్రత్యేక అవసరాల పిల్లలకు సంబంధించి),1974 ముందు ప్రత్యేక విద్య, 1974 నుంచి 1994 వరకు సమైక్య విద్య, 1994 తర్వాత సహిత విద్య దృక్పథంతో సాగింది. అంధులు, బధిరులు, బుద్ధిమాంద్యులు, అభ్యసనా వైకల్యత గలవారు మొదలైనవారి లక్షణాలు- వారి వర్గీకరణ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు తరగతి గదిలో ఉపయోగించే బోధనా పద్ధతులు తదితక అంశాలపై ప్రశ్నలు రావచ్చు. ప్రత్యేక విద్యకు పూర్తి భిన్నమైన విద్యా దృక్పథం సమ్మిళిత విద్య. విద్యార్థులందరికీ సాధారణ పాఠశాల విద్యనందించడం. ఎటువంటి శారీరక, మానసిక, సాంఘిక, ఉద్వేగ, లోపం, వైకల్యతను బట్టి పాఠశాల ప్రవేశాన్ని నిరాకరించకపోవడమే సహిత విద్యా లక్ష్యం.

## కేంద్ర, రాష్ట్ర పథకాలు

ప్రాథమిక, మాధ్యమిక విద్యలో గుణాత్మకత సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సాక్షరతా భారత్, సర్వశిక్షా అభియాన్, మాధ్యమిక శిక్షా అభియాన్, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, నేషనల్ ప్రోగ్రాం ఫర్ ఎడ్యుకేషన్ ఆఫ్ గర్ల్స్ ఎట్ ఎలిమెంటరీ లెవెల్, మధ్యాహ్న భోజన పథకం మొదలైనవి క్షుణ్ణంగా చదవడం వల్ల గరిష్టంగా మార్కులు సాధించొచ్చు.

## ఉపధ్యాయ సాధికారత

ఇటీవల స్త్రీవాద ఉద్యమాల్లో సాధికారత అనే పదం విన్పిస్తోంది. కరికులం నిర్ణయించడంలో, బోధనాభ్యసన కృత్యాల్లో ఉపాధ్యాయుడు స్వేచ్ఛాయుత హక్కు కలిగి ఉండటాన్ని ఉపాధ్యాయ సాధికారతగా చెప్పొచ్చు. ఈ విభాగంలో కేంద్ర, రాష్ట్ర స్థాయిలో పని చేస్తున్న ఉపాధ్యాయ విద్యకు సంబంధించిన సంస్థలు, ఉపాధ్యాయుడు నిర్వహించాల్సిన రికార్డులు, రిజిస్టర్‌లు ముఖ్యమైన అంశాలు.

## విద్య-హక్కులు

యూనిట్-4లో మానవహక్కులు, బాలల హక్కులు, సమాచార హక్కు చట్టం, ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టం 2009 మొదలైన విషయాలపై 2 ప్రశ్నలు రావచ్చు. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టంలో ఉన్న 38 సెక్షన్‌లలో ముఖ్యమైనవి తప్పక గుర్తించుకోవాలి..

ఉదాహరణకు సెక్షన్ 17 ప్రకారం శారీరక దండన విధించరాదు

## National Curriculam Frame Work

2005లో రూపొందించిన జాతీయ ప్రణాళికా చట్టంలో దృక్పథం, అభ్యసనం, విద్యా ప్రణాళికా క్షేత్రాలు, పాఠశాల దశలు, పాఠశాల తరగతి వాతావరణం సంస్థాగత సంస్కరణలు మొదలైన అంశాలపై ప్రశ్నలు రావొచ్చు.

### చదవాల్సిన పుస్తకాలు:

మొదటి నాలుగు విభాగాలకు సంబంధించి తెలుగు అకాడమి బీఈడీ, డీఈడీ పుస్తకాలు సరిపోతాయి..

SAKSHI